## తాండూరు చిన్నారి అద్భుత ప్రతిభకు దేశవ్యాప్త ప్రశంసలు

### చిన్నారి హనీష్‌రెడ్డిని సన్మానించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**పెద్దేముల్, మే 24, ప్రభాతవార్త:**

పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన టోపోజి హనీష్‌రెడ్డి తన ప్రతిభతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు, రేయాన్స్ సైనిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తున్న హనీష్ తాజాగా జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో నాలుగో ర్యాంకు సాధించి సత్తాచాటాడు. ఈ సందర్భంగాకేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హనీష్‌రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని యువతలోదాగియున్న ఆణిముత్యాల ప్రతిభకు ఇది నిదర్శమని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే పోటిలో నాలుగో ర్యాంకు సాధించడం చిన్న విషయమేమి కాదని, ఇది హనీష్ కఠిన శ్రమ, కుటుంబ సహకారం, భోధనసంస్థల మార్గనిర్దేశం వల్లే సాధ్యమైందని అన్నారు. తెలంగాణ బిడ్డ ప్రతిభలో ఎక్కడ తీసిపోరని మరోసారి నిరూపించిన హనీష్ ఆదర్శప్రాయుడని అన్నారు. చిన్నారి హనీష్‌రెడ్డి కనబరిచిన ప్రతిభకు తల్లిదండ్రులు రాధిక రామ్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## వైభవంగా రంగనాయక స్వామి కళ్యాణోత్సవం

**షాద్‌నగర్ రూరల్, మే 24, ప్రభాత వార్త :**

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్దలో శ్రీగోదా రంగనాయక స్వామిదేవాలయంలోశనివారంశ్రీదేవి, భూదేవిసహిత రంగనాయక స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఆలయ ధర్మకత్తలు ఎస్‌టీఎస్‌ పురుషోత్తమాచార్యులు, కేశవాచార్యులు, రాజగోపాల్‌ల ఆధ్వర్యంలో వేద పండితులు రామాచార్యుల బృందం వేదమంత్రాల మధ్యస్వామివారి కళ్యాణం అత్యంత కమనీయంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. గ్రామ పెద్దలు కక్కునూరి, వెంకటేష్ గుప్తా, అనుమారి వెంకటయ్య, కక్కునూరి బాలచంద్రశేఖర్, ఆలయ ఈఓ శివకుమార్, గ్రామస్థులు పల్లెగడ్డి శ్రీనివాస్, సిరిగిద్ద యాదయ్య, తుపాకుల రవి, ర్యాకల తిమ్మాయి నర్సింహా, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వీరభద్రప్ప, బోర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ఎజెండాగా ముందుకు వెళ్తున్నా

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నిధుల మంజూరు వివరాలను వెల్లడిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే24 :** షాద్‌నగర్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి చూసినా కొందరికి జ్ఞానం వస్తలేదని, ఎవరు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా వెనకడుగు వేసేది లేదని, నియోజకవర్గ అభివృద్ధే ఏకైక ఎజెండాగా ముందుకు వెళ్తానని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం ప్రభుత్వం రూ.154 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు లభించడంతోకాంగ్రెస్ పార్టీనాయకులు పెద్దఎత్తున సంబురాలు చేసుకున్నారు. సీఎంరేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేశంకర్‌ల ఫొటోలకు పాలాభిషేకం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక నేతలు రాజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్ నేతృత్వంలోజరిగిన ప్రజాసభలోఎమ్మెల్యే శంకర్‌ను పలువురు పూలమాలలు, శాలువాలతోఘనంగా సన్మానించారు. కొంతమంది బ్రిడ్జిని ఎలాకడతారో చూస్తానని స్థానిక కేపీపాల్ లాంటివారు మాట్లాడారని విమర్శించారు. చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.184 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, నాయకులు గడ్డమీది రమేష్, పొట్టి వెంకట నారాయణ, చెంది తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, ఆదివాసి కోఆర్డినేటర్ పి.రఘు, మైనార్టీ నేతలు జమృద్ ఖాన్, మహ్మద్ ఇబ్రహీం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాండ్ర కాశీనాథ్ రెడ్డి, దళిత యువనేత జాంగారి రవి, తదితర కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. మండల పరిధిలోని బుచ్చిగూడ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాండ్రకాశీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన..డిఇఒ విజయకుమారి



.కొల్తూర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న శిక్షణా శిబిరాన్ని సందర్శించిన జిల్లా డిఇఓ విజయకుమారి,పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయుల దృశ్యం

**కొల్తూర్ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ ప్రారంభం శామీర్‌పేట, మే 24, ప్రభాతవార్త:** కొల్తూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సందర్శించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్‌లో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ విజయకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయులుశిక్షణాకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యతగల బోధనను అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నమోదును పెంచాలనిఉపాధ్యాయులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను, కల్పిస్తున్న మౌళిక సదుపాయాలను ప్రజలకు వివరించాలని పిల్లలు పాఠశాలలను ఆకర్షింపజేసే విధంగాకృషి చేయాలన్నారు. ఎస్‌ఎల్ఎన్, (ఏఐ)ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అవగాహనకల్పించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యత గల విద్యను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని డిఇఓ ఉపాధ్యాయులకు సూచించారు. మూడుచింతలపల్లి మండల ఎంఇఓ భాగ్యమణి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

### మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సిపిఐ నాల్గవ మహాసభ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 24, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సిపిఐ నాలుగవ మహాసభ ఆదివారం జరుగుతుందని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తెలిపారు. జిల్లాలో ఇసిఐఎల్‌లోని మౌలాలి రోడ్డు కుశాయిగూడ ఆర్టీసి బస్‌డిపోకు ఎదురుగాబంజారావంక్షన్‌హాల్‌లోజిల్లాసిపిఐమహాసభలు జరుగనున్నట్లు, జిల్లాకు చెందిన జిల్లా, మండలాల, మున్సిపాల్టీల సిపిఐనాయకులు, ప్రతినిధులుఅందరుపాల్గొని విజయవంతం చేయాలని డిజి సాయిలుగౌడ్ కోరారుజిల్లా నుంచి సిపిఐనాయకులు, పార్టీ ప్రతినిధులు భారీసంఖ్యలో పాల్గొనాలనిఆయన కోరారు. అదే విధంగాదీనిలోరాష్ట్రసిపిఐకార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లాసిపిఐ కార్యదర్శి డిజిసాయిలుగౌడ్, రాష్ట్రకార్య దర్శి వర్గసభ్యులు విఎస్.బోసులు పాల్గొంటున్నట్లు మీడియా ఇన్‌చార్జి టి.మల్కయ్య పేర్కొన్నారు. దీనిలో సుమారు ఐదు వందల మంది వరకు పార్టీ ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని ఆయన వివరించారు.

## అర్కపల్లి రేషన్ డీలర్ పై చర్యలు తీసుకోవాలి

**మాడ్గుల, మే24, ప్రభాతవార్త:**

-మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి రేషన్ డీలర్ పై చర్యలు తీసుకోవాలని మాడ్గులఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ తహసీల్దార్ వినయ్ సాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్పుల తండా గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ ఇల్లు అర్హుల కు ప్రొసీడింగ్స్ అందజేసి విషయంలో సోషల్ మీడియా లో రాజకీయాల గురించి ప్రచారం చేస్తున్న అర్కపల్లి రేషన్ డీలర్ జర్పుల లక్య నాయక్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం తెలిపారు.

# గ్రామ పరిపాలన అధికారి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్
### పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి
### .సిసిఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 24, ప్రభాతవార్త**

గ్రామపరిపాలన అధికారి పరీక్ష ఆదివారం జరుగుతున్నందున దీనికి సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడ్చల -మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలోని మహిళా డిగ్రీ కాలేజీలో గ్రామ పాలన అధికారి పరీక్షను నిర్వహించటంజరుగుతుందన్నారు. జిల్లాలోని 52మంది అర్హులైన ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10.30గంటలనుంచి 1.30గంటల వరకు జరుగుతుందని కలెక్టర్ వివరించారు. పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9.30గంటల నుంచి 10గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని, ఇట్టి విషయాన్ని గమనించి అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబరు733720990ఫోన్‌నెంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

..గ్రామ పాలన అధికారి పరీక్షను పకడ్బంధీగ నిర్వహించాలని..సిసిఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్

గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బంధీగ నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శనివారం నగరంలోని ఆయన జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ పరీక్షల నిర్వాహణపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆ రూట్‌లలో బస్సులు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు ఉంటుందని, పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు లేకుండా మూసివేయించాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, తహసీల్దార్‌స్వామి, అధికారులు పాల్గొన్నారు.



పరీక్ష ఏర్పాట్లపై వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, తహసీల్దార్

**అభ్యర్థులకు తెలిపిన కలెక్టర్ శుభాకాంక్షలు**

**రంగారెడ్డి అర్బన్, మే24, ప్రభాతవార్త:-** గ్రామపాలన అధికారి ఉద్యోగానికి సంబంధించిన పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు, సీఎస్ఎల్ఏ మార్గదర్శకాలను అనుసరించి జిల్లాకలెక్టర్ సి. నారాయణరెడ్డి అభ్యర్థులు అనుసరించాల్సిన ముఖ్యమైన సూచనలను జారీ చేశారు.

అభ్యర్థు లందరూ ఈ సూచనలనుఖచ్చితంగా పాటించాలి పలు జాగ్రతలను సూచించారు. హాల్ టికెట్ డౌన్లోడ్ చేయాలి మరియు వివరాలను ధృవీకరించాలి ప్రతి అభ్యర్థి తన హాల్ టికెట్‌ను ముందుగా డౌన్లోడ్ చేసుకుని, అందులో ఉన్న వ్యక్తిగత వివరాలు సరిగ్గా ఉన్నాయా లేదా అని పరిశీలించాలి. అలాగే, పరీక్ష కేంద్రంచిరునామాను ముందుగానే గుర్తించుకోవాలి.

పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలి రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తీసుకురావాలి. వాటిలో ఒకదాన్ని నియంత్రణా ధికారి సంతకం చేసి హాల్ టికెట్‌పై అంటించాలి. మరోఫోటోనుపరీక్షగదిలో పర్యవేక్ష కునిక అప్పగించాలి. నిషేధిత ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావద్దు మొబైలు ఫోన్లు, డిజిటల్ వాచీలు, పెన్‌డ్రైవ్‌లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాలులో నిషేధించబడ్డాయి. ఇటువంటి వస్తువులు తీసుకురావద్దని అభ్యర్థులకు సూచన. పరిగణనలోకి తీసుకునే పెన్ అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ కలర్ బాల్ పాయింట్ పెన్ మాత్రమేతీసుకురావాలి. జెల్ పెన్‌ను ఉపయోగించవ ద్దఅన్నారు. నియమాలతో సహకరించాలిపరీక్షగదిలో అభ్యర్థులునిశ్శబ్దంగా ఉండాలి. పర్యవేక్షకుల సూచనలకు పూర్తిగా సహకరించాలి. పరీక్ష హాలులో నియమావళికి విరుధంగా ప్రవర్తించిన వారి పట్లచట్టరిత్యా చర్య తీసుకునబడున్నారు.

పరీక్షకేంద్రానికి సమయానికి రావాలంన్నారు. అభ్యర్థులుఉదయం10:00గంటల లోపుపరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా చేరుకోవాలి. నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు పరీక్ష హాలులోకి అనుమతించబడరని అధికారుల స్పష్టం చేశారు. ఎంప్లాయ్ గుర్తింప కార్డ్ ఆధారకార్డ్‌తప్పని సరిగాతీసుకురావాలన్నారు. అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ విజయాలకు జిల్లా కలెక్టర్ శుభాభినందనలు తెలిపారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# అకాల వర్షాలతో వరిధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**శామీర్‌పేట, మే 24, ప్రభాతవార్త**అకాల వర్షాలతో వరిధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి, కేశవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన జిల్లా అధికారులతో కలిసి సందర్శించి ధాన్యంను పరిశీలించారు. ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అకాలవర్షాలతో ధాన్యం తడవకుండ జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలును వేగవంతం చేయాలని, ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించాలని, ఓపిఎంఎస్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెంటనే అదనపు వాహనాలను అందించాలని రవాణా కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయి డిపో మేనేజర్ సుగుణబాయి, డిసిఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, డిటిసిలు, ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యంను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న జిల్లా అధికారులు

### సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు పంపిణీ
### ..మండల వ్యవసాయ అధికారి రమేష్

**శామీర్‌పేట, మే 24, ప్రభాతవార్త:** శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల రైతులకు 50శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగ విత్తనాలు పంపిణీ జరుగుతుందని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేష్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ అవసరం ఉన్న రైతులు సబ్సిడీపై ఇస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనుము 40కిలోల బస్తా పూర్తిధర 5,020రూపాయలు దీనిలో సబ్సిడీ 2,510రూపాయలు, రైతు2,510రూపాయలు నగదు చెల్లించి పొందాలన్నారు. జీలుగ 30కిలోల బస్తా పూర్తి దర 4,276రూపాయలు కాగా దీనిలో సబ్సిడీ 2,138రూపాయలు అని, నగదు రైతు 2,138రూపాయలు చెల్లించి పొందాలని ఆయన సూచించారు. పచ్చిరొట్ట విత్తనాలు వేయటం వల్ల భూమి సారవంతం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. కావలసిన రైతులు పట్టాదారు పాసుబుక్స్, ఆధార్ జిరాక్స్ కాపీలతో ఎఇఓలను సంప్రదించాలని ఆయన సూచించారు. య అధికారి రమేష్ సూచించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే ప్రభుత్వం సహించదు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే24 :** నకిలీ విత్తనాలు అమ్మినవారిపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులను మోసం చేస్తే ఉక్కుపాదం మోపుతామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం వ్యవసాయ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో వానాకాలం -2025 పంటల సాగుపై సమాయత్తం చేసే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్, జిల్లావ్యవసాయఅధికారినర్సింహారావు, షాద్‌నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మినారాయణ, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, స్థానిక ఏడీ నిశాంత్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం డీలర్లు కక్కుర్తి పడి రైతులను మోసం చేయవద్దని హెచ్చరించారు. నకిలీవిత్తనాలుమార్కెట్‌లోకిరాకుండా డీలర్ల మార్పు ఉండాలని అన్నారు. నకిలీవిత్తనాల విషయంలో తాను మాత్రం క్షమించనని తేల్చి చెప్పారు. రంగారెడ్డిజిల్లావ్యవసాయశాఖ అధికారి నర్సింహ్మారావు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయించే డీలర్లు ఇది కేవలం వ్యాపారంగానే కాకుండా ఒకసామాజిక బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి, వ్యవసాయశాఖచట్టాల ప్రకారం రైతులకు సేవలు అందించాలని సూచించారు. .షాద్‌నగర్ ఏసీపీలక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలనుఅనుసరించి చట్టం ప్రకారం డీలర్లు మసులు కోవాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, రసాయనాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే పీడీ యాక్టులు నమోదు చేస్తామని, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. నకిలీవిత్తనాలు, ఎరువుల పట్ల ఎలాంటి సమాచారం ఉన్నాత మదృష్టికితీసుకురావాలనిసూచించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, నాయకులు కృష్ణారెడ్డి, ఆయా మండలాల వ్యవసాయశాఖ అధికారులు సురేష్ రెడ్డి, గోపాల్, రమశివరావు, రాజేందర్ రెడ్డి, శిరీష, శోభారాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పట్టణ సీఐ విజయ్ కుమార్, పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి తులసీ

**కొడంగల్, మే 24ప్రభాతవార్త**

రైతులు విధిగా భూసార పరీక్షలు చేసుకోవాలని వ్యవసాయ అ ది. కా రి తులసీ, ఏఈఓ రాజురాథోడ్ అన్నారు. శనివారం వారు విలేకరులతో భూసార సరీక్షల విధానంపై వివరాలు వెల్లడించారు. భూసార పరీక్షలు అంటే భమిలో ఉన్న పోశక పదార్థాల స్థాయిని, నేల స్వభావాన్ని తెలుసుకోవడానికి చేసే పరీక్షలు అన్నారు. ఈ పరీక్షల ద్వారా నేల ఆరోగ్యాన్ని అంచనా వేసి, పంటలకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో అందించడానికి సహయ పడుతాయని తెలిపారు. దీనివల్ల రైతులకు అనవసర ఖర్చులు తగ్గుతాయని, పంట దిగుబడి పెరుగుతుందని పేర్కొన్నారు

.భూసార పరీక్షలు చేయించుకోవాలంటే ముందుగా పొలం నుండి మట్టి నమూనాలను సేకరించాలని, పొలంలో ఒకే చోట కాకుండా 9-10 ప్రాంతాల్లో మటప్టిని సేకరించాలన్నారు. జడ్ లేదా వీ ఆకారంలో పొలమంతా తిరుగుతూ నమూనాలు సేకరించాలని తెలిపారు. గట్ల దగ్గర కాలువల దగ్గర, చెట్ల క్రింద, ఎరువుల కుప్పలున్న చోట మట్టి సేకరించరాదని తెలిపారు.

పొలంలో చౌడు ప్రాంతాలు ఉంటే, వాటి నుంచి నేరుగా నమూనాలను సేకరించాలన్నారు. ముందుగా మట్టి తీయాల్సిన చోట నేలపై ఆకులు, చెత్తాచెదారం తొలగించాలనిపేర్కొన్నారు. పారతో 15-30సెం, మీ(పంటను బట్టి లోతు మారుతుంది) లోతు వరకు గుంత తీసి పై పొర నుంచి కింది పొర వరకు ఒక పక్కగా మట్టిని సేకరించాలన్నారు. సేకరించిన మట్టిని ఒక శుభ్రమైన బకెట్, పాలిథిన్ సంచిలో వేయాలని తెలిపారు. నమూనాల మిక్సింగ్ 8-10 చోట్ల సేకరించిన మట్టిని ఒకచోట చేర్చి బాగా కలపాలని తెలిపారు. నమూనా తగ్గించడం, కలిపిన మట్టిని నాలుగు భాగాలుగా విభజించి, ఎదురెదురు భాగాలను తీసివేసి, మిగిలిన రెండు భాగాలను మళ్ళీ కలపాలన్నారు. ఈ ప్రక్రియను మట్టి అరకిలో వచ్చే వరకు కొనసాగించాలన్నారు.

మట్టి నమూనాను ఒక శుభ్రమైన గుడ్డ సంచి, పాలిథిన్ సంచిలో నింపి, రైతు పేరు, చిరునామా, పొలంసర్వే నంబరు, గతంలో వేసిన పంటలు, వేయాల్సిన పంట వివరాలను రాసి వ్యవసాయ అధికారికి అందించాలని సూచించారు. భూ సార పరీక్షా కేంద్రంలో మట్టి నమూనాలను పరీక్షించి నేల పిహెచ్ , సేంద్రీయ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాషియం, ఇతర సూక్ష్మ పోషకాల స్థాయిలను విశ్లేస్తారని తెలిపారు.

ఈ ఫలితాల ఆధారంగా రైతులకు భూ ఆరోగ్య పత్రం అందించడం జరుగుతుందన్నారు. ఈపత్రంలో నేల స్వభావం, పోషకాల లభ్యత, వేయాల్సిన పంటలకు సిఫార్సు చేయబడిన ఎరువుల మోతాదు తదితర వివరాలను అందించడం జరుగుతుందన్నారు. దీనివల్ల రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు.

## అభ్యర్థులంతా సిఎస్ఎల్ఏ మార్గదర్శకాలను అనుసరించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మే24 ప్రభాతవార్త : గ్రామ పాలన అధికారి ఉద్యోగానికి సంబంధించిన పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పని సరిగా అభ్యర్థులందరూ సీఎస్ఎల్ఏ మార్గదర్శకాలను అనుసరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి అభ్యర్థి తన హాల్ టికెట్‌ను ముందుగా డౌన్‌లోడ్ చేసుకుని, అందులో ఉన్న వ్యక్తిగత వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదా అని పరిశిలించుకోవాలన్నారు. అదేవిధంగా పరీక్ష కేంద్రం చిరునామాను ముందుగానే గుర్తించుకోవాలన్నారు.

పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకువాలన్నారు. వాటిలో ఒకదాన్ని నియంత్రణాధికారి సంతకం చేసి హాల్‌టికెట్‌పై అంటించాన్నారు. మరో ఫోటోను పరీక్ష గదిలో పర్యవేక్షకునికి అప్పగించాలన్నారు. నిషేధిత ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావద్దన్నారు. మోబైల్‌లు, ఫోన్లు, డిజిటల్ వాచీలు, పెన్‌డ్రైవ్‌లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాలులో నిషేదితమని తెలిపారు. ఇటువంటి వస్తువులు తీసుకురావద్దని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. పరిగణలోకి తీసుకునే పెన్ అభ్యర్థులు బ్ల్యూ లేదా బ్యాక్ కలర్ బాల్ పాయింట్ పెన్ మాత్రమనే తీసుకురావాలని, జెల్ పెన్‌ను ఉపయోగించవద్దన్నారు. పరీక్ష గదిలో అభ్యర్థులు నిశ్శబ్దంగా ఉండాలని, పర్యవేక్షకుల సూచనలకు పూర్తిగా సహకరించాలని, పరీక్ష హాలులో నియమావళికి విరుద్దంగా ప్రవర్తించిన వారి పట్ల చట్టరిత్యా చర్యలు తీసుకోబడుతాయని వివరించారు. పరీక్ష కేంద్రానికి సమయానికి రావాలని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా చేరుకోవాలన్నారు.

నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు పరీక్ష హాలులోకి అనుమతించబడరని అధికారులు స్పష్టం చేశారు. ఎంప్లాయ్ గుర్తింపు కార్డు, ఆదార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

## దేశ రక్షణలో సైనికుల పాత్ర అమోఘం .!

### ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై తాండూరులో తిరంగా ర్యాలీ
### ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు

**తాండూరు,,మే24, ప్రభాతవార్త :** దేశ రక్షణలో సైనికుల పాత్ర ఎంతో అమోఘమని వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, పలు సంఘాల నాయకులు అన్నారు. పాకిస్తాన్ దుశ్చర్యలను తిప్పికొట్టేందుకు భారత సైనిక దళాలు చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై తాండూరులో శనివారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. దేశ మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. తిరంగా అభియాన్ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, వివిద సంఘాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని నెహ్రూగంజ్ రేణుకా ఎల్లమ్మ దేవాలయం నుండి ర్యాలీ ప్రారంభమైన ర్యాలీ.. మర్రిచెట్టు కూడలి, గాంధీచౌక్, భద్రేశ్వర దేవాలయం, శాంత్‌మహల్ చౌరస్తా మీదుగా ఇందిరాచౌక్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ.. మనం సైతం దేశం కోసం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. పట్టణంలోని ఇందిరాచౌక్‌లో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మానవహారం నిర్వహించారు. అంతకుముందు తాండూరు ప్రాంతానికి చెందిన దేశ మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువరు మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. భారత సైనికులకు మనోధైర్యం నింపడం మనందరి బాధ్యత అని..పాకిస్తాన్‌తో పోరాడిన భారత సైనికులకు మద్దతు తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో మన సైనికులు తమ శక్తి ఏపాటిదో శత్రు దేశానికి రుచిచూపించారని అన్నారు. భారత దేశంపై ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడే విధంగా దేశ ప్రభుత్వం చర్యతు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఐఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌లు తాటికొండ స్వప్న, కోట్రీక విజయలక్ష్మి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, వివిద పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, వివిద సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని


కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**అడ్డగుట్ట,మే 24 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 44 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ తహశీల్దార్ పాండు నాయక్, కార్పోరేటర్లు కురుమ హేమలత, టీ.మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్ అత్తిల్లి మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాగులు, వెంకటేషన్ రాజు, శ్రీహరి, ఏసూరి మహేశ్, కిషోర్, నరేందర్, లక్ష్మిపతి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : గాజుల సౌందర్య


వెంకట్ నగర్ వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న అడ్డగుట్ట బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య తదితరులు

**అడ్డగుట్ట,మే 24 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు ఎసుఖఎసంతోషాలతో ఉండాలని అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య తెలిపారు. వెంకట్ నగర్‌లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పుణ్యస్లోక, లోక మాత రాణి అహల్య బాయి త్రీ శతాబ్ది జయంతి వేడుకల్లో అమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాయింట్ కన్వీనర్ శారధ మల్లేశ్, అనూష, కళావతి, నాయకులు జ్యోతి వీరేశం, సాయన్న, జి.హంసరాజ్, గెల్లు ఉదయ్ యాదవ్, వేణు, లక్ష్మణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## బోర్‌వెల్ పనులకు శంకుస్థాపన...


శంకుస్థాపన చేస్తున్న ఎర్రబెల్లి సతీష్ రావు

**కెపిహెచ్బి కాలనీ, మే 24, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ మాధవరం కృష్ణ రావు ఆదేశాల మేరకు ఆల్విన్ కాలనీలోని శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో బోర్వెల్ పనులకు బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు శనివారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, సమ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, సంబ మూర్తి, ఎండి ఇస్మాయిల్, సాయి గౌడ్, తేజ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో మౌలిక వసతుల పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

**కెపిహెచ్బి కాలనీ, మే 24, ప్రభాతవార్త**

బాలానగర్ డివిజన్ పరిధిలోని చరబండ రాజు కాలనీలో ఉన్న మాల జంగం కులస్తుల స్మశాన వాటికలో మౌలిక వసతుల పనులకు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్ ముదిరాజ్, మొహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి, ఎన్.వి.రత్నం, ప్రేమ్ కుమార్, చెరబండ రాజు నగర్ అధ్యక్షులు సంద్రా సునీల్ కుమార్, సిహెచ్ సాగర్, కె.యాదగిరి, మాల జంగం సభ్యులు అమర్నాథ్, గౌడి యోగేష్, గౌడి వీరేశం, గౌడి సోమనాథ్, గౌడి బసవరాజ్, గౌడి కోటేష్, గౌడి దేవేందర్, గౌడి చిరంజీవి, గౌడి కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమయస్ఫూర్తిగా వ్యవహరించి.. నిండు ప్రాణం కాపాడి


నీలప్ప ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.

**మెహదీపట్నం, మే 24, ప్రభాతవార్త :**

సమయస్ఫూర్తిగా వ్యవహరించి నిండు ప్రాణాన్ని కాపాడాడు ఓ వ్యక్తి. వివరాల్లోకి వెళితే.. గుడిమల్కాపూర్ డివిజన్ బుడగజంగం బస్తి లో నివాసం ఉంటున్న కె. మాసయ్య సాయంత్రం సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అదే బస్తీలో నివాసం ఉంటున్న జి.నీలప్ప సంఘటనను గమనించి అపస్మారక స్థితిలోకి వెళ్లిన కే.మాసయ్యకు ప్రాథమిక వైద్య పద్ధతులైన సిపిఆర్ ను అందించి మాసయ్య ప్రాణాలను కాపాడాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జా దుర్గాప్రసాద్ కె.మాసయ్యను పరామర్శించడంతోపాటు ప్రాణాలను కాపాడిన జి. నీలప్పకు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు జి సంతోష్ గౌడ్, శేఖర్, కృష్ణ, గణేష్, నరేష్, వెంకటేష్ బస్తివాసులు ఉన్నారు.

## కంటోన్మెంట్‌లో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

### -జలమండలి, కంటోన్మెంట్ ఉన్నతాధికారులతో బేటీ అయిన ఎండి అశోక్‌రెడ్డి

**కంటోన్మెంట్,మే 24 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల్లోని ప్రజలకు మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు సరిపడు మంచినీటిని సరఫర చేయాలని, అందుకు నోటి నిల్వలను కాపాడేందుకు సరిపడు రిజర్వాయర్లను, పంపింగ్ హౌజ్‌లను ఏర్పాటు చేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. కంటోన్మెంట్‌లో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జలమండలి ఎండి అశోక్‌రెడ్డితో చర్చించారు. సిఎం ఆదేశాల మేరకు శనివారం బోర్డు ప్రాంగణంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి, సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధతో సమావేశమై సుదీర్ఘ చర్చలు జరిపారు. కంటోన్మెంట్‌కు గతంలో 5.9 ఎంజిడి వాటర్ సరఫర చేయడం జరిగింది. సిఎం ఆదేశాల మేరకు 6.9 ఎంజిడి వాటర్లను సరఫర చేయడం జరుగుతుంది. అయితే వాటర్ ను స్టోరేజ్ చేసుకునేందుకు సరిపడు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌లు, పంప్‌హౌజ్‌లు, అవసరమైతే రిజర్వాయర్లను కూడా నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే వాటి నిర్మాణానికి స్థలం కెటాయించాలని సిఈఓకు విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్‌లో శాశ్వత మంచి


కంటోన్మెంట్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌లతో బేటీ అయినా ఎమ్మెల్యే శ్రీగణేష్

నీటి సమస్య పరిష్కారానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్లు నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ ఎండి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు జలమండలికి రూ.20 కోట్ల రూపాయలు బకాయి ఉందన్నారు. ఆపెండింగ్ బకాయిలు, కనెక్షన్ ఛార్జీలను చెల్లించాలన్నారు. లక్ష గ్యాలన్ల నీటిని సరఫర చేయాలంటే 3 లక్షల గ్యాలన్ల స్టోరేజ్ ఉండాలన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మంచినీటి సమస్య పరిష్కారం కావాలంటే హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్, కంటోన్మెంట్ జలమండలి విభాగాల అధికారులు జాయింట్ కో-ఆర్డినేషన్‌తో సర్వేలు జరిపి రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సిజిఎం బ్రిజెస్, జనరల్ మేనేజర్లు రాజశేఖర్, శ్రీధర్, వినోద్‌కుమార్, డిజిఎం విద్యా సాగర్, కంటోన్మెంట్ బోర్డు జలమండలి సూపరిండెంట్ రాజ్‌కుమార్, సెక్షన్ మేనేజర్లు శ్రవంతి, శషాంక్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులు, పశువుల అక్రమ రవాణాను అరికట్టాలి

**సైఫాబాద్, మే 24 ప్రభాతవార్త:** వివిధ ప్రాంతాల నుంచి పాత నగరంలోకి అక్రమంగా వస్తున్న గోవులను, పశువులను అడ్డుకుని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని భారతీయ ప్రాణి మిత్ర సంఘ్ ఆరోపించింది. గత కొన్ని సంవత్సరాలుగా గోవులు, పశువులు అక్రమంగా నగరానికి రవాణా అవుతున్నాయని, ముఖ్యంగా బక్రిద్ సందర్భంగా కొంత మంది రవాణా చేస్తున్నారని సంఘ్ నాయకులు ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ్ అధ్యక్ష, కార్యదర్శులు సిఎ.జస్‌రాజ్ శ్రీశ్రీమాల్, మహేష్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు జస్మత్‌పటేల్, సంయుక్త కార్యదర్శి రిదీష్ జాగీర్‌దార్ మాట్లాడుతూ జూన్ 7, 8 తేదీలలో జరగనున్న బక్రిద్ సందర్భంగా ఇప్పటికే పాతనగరంలోకి ఆనేక గోవులు, పశువులను తరలించడం జరిగిందని, వీటిని వెంటనే వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అసలు నగర శివారు ప్రాంతంలోని చెక్‌పోస్టుల వద్ద నుంచి అక్రమంగా గోవులను, పశువులను నగరంలోకి తరలిస్తున్న వారిని పట్టుకుని వెనక్కి పంపితే అక్రమ



సమావేశంలో మాట్లాడుతున్న జస్‌రాజ్ శ్రీశ్రీమాల్. చిత్రంలో మహేష్ అగర్వాల్, జస్మత్‌పటేల్, జాగీర్‌దార్

రవాణా పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ అక్రమ రవాణాను అరికట్టాలని ఆనేక సంవత్సరాలుగా సంబంధిత మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని, అప్పటికిప్పుడు వారు స్పందిస్తారని, ఆతరువాత చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. చట్ట ప్రకారం రెండు, నాలుగు కాళ్ళ జంతువులను నగరంలోనికి అనుమతించరాదని చట్టం ఉన్నప్పటికి అక్రమంగా రవాణా జరుగుతున్నదని, తక్షణమే అక్రమ రవాణాను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

## బీమా చెక్కును అందజేసిన జక్కుల మహేశ్వర్‌రెడ్డి


రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి

**కంటోన్మెంట్,మే 24 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 1వ వార్డు చిన్నతోకట్ట ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన కడెం పావనీ,శంకర్‌లకు మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును శనివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కారక్యక్రమంలో నాయకులు సాయికిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులుగా చేయాలనేదే సిఎం ఆశయం : ఎమ్మెల్యే శ్రీగణేష్



కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,మే 24 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన 42 చెక్కులను శ్రీగణేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు సంతోషంగా జీవించాలనే ఉద్దేశ్యంతో ఉచిత ప్రయాణ బస్సు,200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ చేసిన సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. మహిళలు కోటీశ్వరులుగా చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## మూసీ నాలాను డీసిల్టింగ్ చేయాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్


మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్

**ముషీరాబాద్, మే 24, ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని మూసీ నాలాను డిసీల్టింగ్ చేయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అంబర్‌పేట నియోజకవర్గం, గోల్నాక డివిజన్‌లోని మూసీ పరీవాహక ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నాలాను డిసీల్టింగ్ చేయకపోవటం వల్ల రానున్న రోజుల్లో వర్షాలు పడి, స్థానిక బస్తీలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నాలాను డిసీల్టింగ్ చేయటం ద్వారా బస్తీలు, కాలనీల నుండి వచ్చే నీరు స్వేఛ్ఛగా బయటకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలా డిసీల్టింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, నాలాలలో చెత్త చెదారం, మట్టి, ఇతర వ్యర్థాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నాం


మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యశ్వంత్, రాఘువేంద్రరెడ్డి

**సైఫాబాద్, మే 24 ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తమ వంతు కృషి చేస్తున్నామని పిసిసి లీగల్ సెల్ ప్రతినిధి బృందం తెలిపింది. ఈ మేరకు శనివారం పిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్‌ను లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, వైస్-ఛైర్మన్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో సెల్ కన్వీనర్లు ఆత్మకూర్ యశ్వంత్, తూర్పు రాఘువేంద్రరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి వారు మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిష్టాన వర్గం ఇచ్చే పిలుపు మేరకు అభ్యర్థుల విజయం కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు.

## మహానాడు ప్రాంగణ అలంకరణకు ఏర్పాట్లు ముమ్మరం


ఎంఎల్ఏ పులివర్తి నాని, ఎం.వెంకటేశ్వర్లను కలిసిన కడప మహానాడు అలంకరణ కమిటీ సభ్యులు నల్లెల్ల కిషోర్

**ముషీరాబాద్, మే 24, ప్రభాతవార్త:**

కడపలో ఈనెల 27, 28, 29 తేదీలలో జరగబోతున్న తెలుగుదేశం మహానాడు ప్రాంగణ అలంకరణ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ, మహానాడు అలంకరణ కమిటీ సభ్యులు నల్లెల్ల కిషోర్ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మహానాడు అలంకరణ కమిటీ కన్వీనర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు ఎం.వెంకటేశ్వర్లను మహానాడు ప్రాంగణంలో కలిసి మహానాడు అలంకరణ గురించి చర్చించామని తెలిపారు. మహానాడు ప్రాంగణం విద్యుత్ దీపాలతో, పూలతో, పసుపు జెండాలతో అత్యంత అద్భుతంగా అలంకరిస్తున్నామని పేర్కొన్నారు. మహానాడు ప్రాంగణాన్ని సందర్శించిన వారిలో కిరణ్‌కుమార్, ప్రదీప్‌గౌడ్, శ్యాంకుమార్, భానుప్రకాష్ ఉన్నారు.

## బస్ స్టాప్ షెల్టర్ పనులను పరిశీలించిన కార్పొరేటర్


బస్ షెల్టర్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామలహేమ

**సికింద్రాబాద్, మే 24 ప్రభాతవార్త:**

సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని చిలకలగూడ బస్టాప్ వద్ద బస్ షెల్టర్ పనులను డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సామలహేమ పరిశీలించారు. కార్పొరేటర్ సంవత్సరం కిందట డివిజన్‌లో బస్ స్టాప్ షెల్టర్‌లు కావాలని అప్పటి జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. స్పందించి డివిజన్‌లో బస్ స్టాప్ షెల్టర్ పనులను ప్రారంభించారు. చిలకలగూడ గాంధీ విగ్రహం, నామాల గుండులలో బస్ స్టాప్ షెల్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ తెలిపారు

## ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలి

### -ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

**ధర్నాచౌక్, మే 24, ప్రభాతవార్త:**

బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ క్రియేషన్స్ అండ్ ఐటీ సొల్యూషన్స్ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిరుద్యోగుల నుండి లక్షలాది రూపాయలు దోచుకుంటున్న నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఆమాద్మీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి సుధాకర్ మాట్లాడుతూ ఐటీ కంపెనీలలో ఉద్యోగాలున్నాయని, తమ వద్ద శిక్షణ పొందితే ఆయ సంస్థల్లో జాబ్ గ్యారంటీ అంటూ నిరుద్యోగులను నమ్మించి, మాదాపూర్ లోని స్కిల్ హబ్ కన్సల్టెన్సీ సంస్థ మోసపూరితంగా గచ్చిబౌలి లోని ప్యూరోపాల్ ఐటీ సొల్యూషన్స్ ఉద్యోగాలు ఇప్పించిందని, ప్యూరోపాల్ సొల్యూషన్స్ కంపెనీ ఒక్కో నిరుద్యోగి నుండి లాప్ ట్యాప్, సెక్యూరిటీ డిపాజిట్‌ల పేరుతో రెండు లక్షల చొప్పున తీసుకునిఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. ఉద్యోగాలలో చేరిన రెండు నెలలకే జీతాలు ఇవ్వకుండా ఆ కంపెనీ బోర్డు తిప్పేయటంతో, నమ్మి డబ్బులు కట్టిన 200 మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీలు, కంపెనీలు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ తప్పుడు హామీలతో అనేక మంది ఐటీ ఉద్యోగ ఆశావహులను మోసం చేస్తున్నారని గుర్తు చేశారు. నకిలీ



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఆమాద్మీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

ఐటీ జాబ్ రాకెట్‌లను అరికట్టేందుకు ప్రత్యేక స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆప్ యువజన విభాగం రాష్ట్ర నేత విజయ్ ముల్లంగి మాట్లాడుతూ హైదరాబాద్ మాదాపూర్, గచ్చిబౌలిల లో రోజురోజుకు భారీగా ఐటీ ఉద్యోగాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. నకిలీ ఐటీ కంపెనీ ఏర్పాటుచేసి, ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ జాబ్ కన్సల్టెన్సీలు, నకిలీ ఐటీ కంపెనీలపై పోలీసులు నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నేత బుర్రా రాముగౌడ్, డాక్టర్ లక్ష్మనాయుడు, రాకేష్‌రెడ్డి, బాబూలాల్ పవార్, అజీమ్‌బేగ్, షాబాజ్, లియాఖత్‌ఖాన్, హేమజిల్లోజు, మదన్‌లాల్, గుత్తా నాగేశ్వరరావు, టి.రాకేష్‌సింగ్, సొహైల్, దర్శనం రమేష్, అబ్బాస్, జీషాన్, రామన్ స్వామి లతో పాటు ప్యూరోపాల్ కంపెనీ బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అల్కాపూర్ టౌన్‌షిప్ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

### - కాలనీ నూతన కమిటీ బృందంను అభినందించిన కమిషనర్

**నార్సింగి, మే 24 ప్రభాతవార్త :**

మణికొండ మున్సిపాలిటీ పరిధి అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నూతన కమిటీ ప్రతినిధుల బృందం కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఏకగ్రీవంగా ఎంపికైన నూతన కమిటీ బృందంకు కమీషనర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్కాపూర్ టౌన్‌షిప్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీ మాట్లాడుతూ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో 12.రోడ్లను ఆధునీకరించాలని, పెరిగిన జనాభాకు సరిపడ భూగర్భ డ్రైనేజి పైప్‌లైన్‌ను వేయించాలని, స్పోర్ట్స్ పార్కులోని స్పోర్ట్స్ హబ్‌ను మరింత అభివృద్ధి చేయాలని కమీషనర్‌ను కోరామని తెలిపారు. మా టౌన్‌షిప్‌లోని ప్రజలంతా సకాలంలో ఆస్థిపన్నులు చెల్లిస్తున్నారని, మా కాలనీ ప్రజలకు మౌళిక వసతుల కల్పనలో కూడా మున్సిపల్ అధికారులు వేగంను పెంచాలని కోరినట్లు వివరించారు. వినతిపత్రంను చదివిన వెంటనే కమీషనర్ ప్రదీప్ కుమార్ స్పందిస్తూ సంబంధిత శాఖల ఏఈలకు ఫోన్ చేసి అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని రోడ్లు, భూగర్భ డ్రైనేజి పనులకు అవసరమైన ఎస్టిమేట్లు త్వరగా రెడీ చేయాలని ఆదేశించారన్నారు. ప్రజల సమస్యల పట్ల


అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని మణికొండ మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నూతన కార్యవర్గ సభ్యుల దృశ్యం

వేగంగా స్పందించే అధికారి మణికొండకు కమీషనర్‌గా ఉండటం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. మా సమస్యలన్నింటిని సావధానంగా విని, వెనువెంటనే స్పందించిన తీరు మాకు చాలా సంతోషాన్ని కలిగించిందని అల్కాపూర్ టౌన్‌షిప్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీ పేర్కొన్నారు. కమీషనర్‌ను కలిసిన వారిలో ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి, సంతోష్, నాగార్జున, ఎస్‌వి.శర్మ, పి.శ్రీనివాస్‌రెడ్డి, కిషన్, శివ, మహేందర్‌చారి, పవన్ తదితరులు ఉన్నారు.

## మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నిజాంపేట్, మే 24, ప్రభాతవార్త**

మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులకు సూచించారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లలో అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని అన్నారు. ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టవలసిన చర్యలను అధికారులు చేపట్టి అభివృద్ధి పనులను పూర్తిచేయాలని, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజ


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

లకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ కమీషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మార్వో, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, విద్యా శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**చిక్కడపల్లి, మే 24 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్ సబర్మతి నగర్ లో బస్తీ వాసుల తో కలిసి ఆయా డిమాండ్ల సాధన కోసం 27న ఇందిరాపార్కు వద్ద చేపట్టబోయే నిరాహారదీక్షకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో 1969 ఉద్యమంలో అదే విధంగా మలిదశ ఉద్యమంలో పాల్గొన్నటువంటి విద్యార్థులు ఉద్యోగస్తులు, మేధావులు, కళాకారులు సబండవర్గాలు పెద్ద ఎత్తున హాజరై ఈ ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి, తెలంగాణ ఉద్యమకాలకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.30వేల గౌరవ వేతనాన్ని ప్రతి నెల ఇవ్వాలని, మలి దశలో అమరులైన 1200 మందిలో కొందరికి సహాయం గత ప్రభుత్వం చేయగా, మిగిలిన కుటుంబాలకు రూ.10లక్షల నగదు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, తొలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ఆర్థిక ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్మృతి వనంను 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలి, ఉద్యమకారుల, అమరుల కుటుంబాలకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి, తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలి, ప్రభుత్వ


ఇందిరాపార్కు నిరాహారదీక్ష ఆందోళనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి

పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి, ఉద్యమకారుల కుటుంబాలకు విద్య, ఉద్యోగాలలో, రాజకీయాల్లో 2 శాతం రిజర్వేషన్లు కల్పించాలి, ఉద్యమకారులు ఆర్థికంగా, మానసికంగా అన్ని రకాలుగా నష్టపోయి చేసుకునే వృత్తులు, పనులు పోయినాయి. కనుక వారికి 50శాతం సబ్సిడీతో కూడిన కోటీ రూపాయలు వ్యాపారం నిమిత్తం ఆర్థిక సహాయం ప్రభుత్వమే నేరుగా అందించాలి, తెలంగాణ రాష్ట్రసాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి, సాంస్కృతిక పాలసీని ప్రకటించాలి, తెలంగాణ ప్రతి జిల్లాలోని అమరులైన ఉద్యమకారులకు స్మారక భవనం నిర్మించాలి, ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కమిటీ కోశాధికారి కలప చంద్రశేఖర్ ప్రసాద్, తెలంగాణ జనసమితి నేత మెరుగు శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, సాయి, బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**అత్తాపూర్ మే24,ప్రభాతవార్త :**

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ లోని రాఫా ప్రకృతి వైద్యం యోగా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నప్రారంభించారు. మానవ సేవనే మాధవ సేవా లక్ష్యంతో పేదలకు ఉచిత సేవా అందించే ఉదేశ్యం తో ఇలాంటి క్యాంపు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు ఉన్నారు.

## గచ్చిబౌలి పబ్‌లలో ఎస్ఓటీ పోలీసుల తనిఖీలు

**శేరిలింగంపల్లి, మే 24 ప్రభాతవార్త**

హైదరాబాద్ మహానగరంలోని మాదాపూర్,గచ్చిబౌలిలో ఉన్న పలు పబ్‌లలో ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పలువురికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. దీంతో మాదాపూర్‌లోని అకాన్ పబ్‌లో ఒకరు డ్రగ్స్ తీసుకున్నట్లుగా నిర్ధారణ అయ్యింది. అదే విధంగా గచ్చిబౌలిలోని ఏ19 పబ్‌లో మరోకరికి గంజాయి పాజిటివ్ వచ్చింది. దీంతో ఇద్దరినీ ఎస్ఓటీ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బీరప్పగడ్డలో కార్పొరేటర్ బన్నాల గీత పర్యటన

**ఉప్పల్, మే 24 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డలో శనివారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డ లక్ష్మినరసింహాస్వామి ఆలయం సమీపంలోని పలు బస్తీల లో పర్యటించి శిధిలావస్థకు చేరిన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బీరప్ప గడ్డలో స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లు వేయడంతోపాటు, కొత్త సిసి రోడ్డు వేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

